విడిపత్రిక ౧ అణా

గోలకొండపత్రిక

౧౦౩౨౩ ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ డిసెంబరు 26 వ తేది 1935 గురువారము అర్ధ సం॥ చందా రూ. ౩

తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్.

సంపుటము ౧౦. శా. శ. ౧౮౫౭ శ్రీ యువ సం॥ పౌష్య శు॥ ౧ గురువారము. ౧౩౪౫ బహమను ౧౩౪౫ ఫ. సంచిక ౬౩

వ్యావహారిక భాషావాదము

—— మహమద్ ఖాసింఖాన్ సా॥ బి. ఎ. ఆనర్సు

భాషాచరిత్రం చాలా ప్రాచీనమైనది. మానవ పరిణామానికి భాష ఒక ముఖ్యమైన సాధనమై ఉండాలి. ఇతర జంతువులవలె మానవుడు సంఘజీవి. కాని ఇతరజంతువుల సంఘీభావము ఇంకా శైశవావస్థలో ఉన్నది. మానవుడి సంఘీభావము పరిణతినొందింది. ఈ పరిణతికి ముఖ్యసాధనం భాష. భాష భావద్యోతకం. అనేక బుద్ధులను మేళవించి, అనేక శక్తులను ఐక్యపరచి పరస్పర సహకారంచేత మానవుడు తనస్థితిని ఉన్నతదశకు తెచ్చుకొన్నాడు. భావసంఘర్షణంవల్ల లాభంపొందాడు. దానికంతటికి భాషయే సాధనమైంది. భావాన్ననుసరించి భాషకూడా పరిణమించింది. భావాలు మారుతున్నకొలది మానవుని స్థితి ఈ రెంటిని అనుసరించి భాష మారుతూవచ్చేయి. భావం, భాష, నాగరికత-ఇది ఒకదానికొకటి అనుగుణం పరిణమించేయి. పరిణమిస్తున్నాయి. ఈ మాటని వేరుపరచడానికి వీలులేదు.

వేలకొద్ది-లక్షలకొద్ది సంవత్సరాలవరకూ అక్షరాలు పుట్టలేదు భావాలు నశించిపోకుండా వాటిని సుస్థిరపరచడానికి చేసినప్రయత్నఫలం ఈ అక్షరసృష్టి. అక్షరసృష్టితో గ్రంథీకరణం కూడా ప్రారంభం అయి ఉండాలి. ఈవిధంగా గ్రంథీకరణం చేసిన భాషస్వరూపం నిర్ణయించడానికి చారిత్రకమైన ప్రమాణం లేకపోయినా వివిధకాలాల్లో వెలువడ్డగ్రంథాల్లో ఉన్నభాషను పరిశీలిస్తే ఆయాభాషలస్వభావం మనకు స్పష్టంగా గోచరిస్తుంది. భాషాశాస్త్రవేత్తలు భాషాచరిత్రలను పరిశోధించి భాషకుమార్పు గ్రంథాలన్నీ ఛందోసౌలభ్యంకోసం ఏర్పడ్డకొద్దిమార్పులతో ఆయాగ్రంథకర్తల వాడుకమాటలలోనే రచింపబడ్డవని నిరూపించారు. భాషలలో కలిగిన కట్టుబాట్లు ఛందస్సులో అచ్చు భాషను కుదపడంకోసం ఏర్పడ్డవి కాని స్వచ్ఛంగా ప్రవహిస్తున్న భాషాఝరిని ఇనపగోట్లాల్లో నిక్కి పారించడానికి కాదు. ఛందస్సైనా మొదట వాగసౌలభ్యంకోసం ఏర్పడ్డది. క్రమంగా అది జనసామాన్యాన్ని భ్రమింపజేయడానికి చేసే సర్కసు ఫీట్లకు దిగింది.

భాషాచరిత్రకు మానవ చరిత్రకు అవినాభావసంబంధం ఉందని ముందే చెప్పాను. మానవజాతీయముల చరిత్రకు భాషదర్పణంవంటిది. ఏ జాతిలో సమానత్వమున్నప్పుడు ఆజాతిభాష సార్వజనీనికంగా ఉంటుంది. భాషఅందరి సొత్తుఅయి ఉంటుంది. ఆజాతిలో ప్రభువు సేవకుడు, ఆర్యుడు అనార్యుడు, బ్రాహ్మణుడు శూద్రుడు, స్వచ్ఛందమ నవ్వుడు బానిస, స్వచ్ఛందప్రవర్తకుడు భావిస్త్రీ అనే హెచ్చుతగ్గులు ఏ ప్పడినప్పుడు [illegible] దేశభాషలోకూడా భేదాలు వస్తవి. [illegible] వాడుక ఉత్తమత్వాన్ని కల్పించడానికి భాషను దుర్గమం దుస్సాధ్యంచేశారు. ఇది ఒక్క మనదేశంలోనే కాదు. అన్ని దేశాల్లోను అంతే. ఈభేదాలు ఆ సమానత్వం వైవనిరీతం అన్నిప్రపంచాన్ని నమ్మించి కోట్లకొద్దిమానవులను అజ్ఞానంలోను అధమత్వంలోను తొక్కి ఉంచిన యుగం నాటిచిపోయిలు. సమానత్వం, స్వేచ్ఛ స్వాతంత్ర్యం సౌభ్రాత్ర్యం కావాలని ప్రపంచంలో ప్రత్యేకంగా పాశ్చాత్యప్రపంచంలో ఒక సంచలనం బయలుదేరింది. భాషను సార్వజనీనికంచేయాలి అన్న ఆలజడి కూడా అప్పుడేపుట్టింది. పాశ్చాత్యదేశాల్లో సమానత్వం స్వేచ్ఛ స్వాతంత్ర్యం దొరికేటప్పటికి భాషకూడా సార్వజనీనికంఅయింది. అధికారము ఒకనిలోగాని కొద్దిమందిలోగాని ఐక్యం చేయడానికి వీలులేదు. అది సార్వజనీనిక కావాలి అనిప్రజలు తిరుగుబాటు చేసినప్పుడు విద్య, దానికిసాధమైన భాష ఏకొందరిలోనో గడ్డకట్టితక్కిన వారందరూ నిరక్షరకుక్షులై అజ్ఞానంలో పడిఉండడానికి వీల్లేదని చెప్పడంసహజం.

మనదేశసాంఘిక చరిత్రను పరిశీలిస్తే ఇప్పుడు నేను చెప్పినదానికి తార్కాణంమీకు దొరకుతుంది. మధ్యయుగంలో విద్యఅంతా మనదేశంలో బ్రాహ్మణులకైకశరణ్యం అయిపోయింది. అధికసంఖ్యాకులైన బ్రాహ్మణేతరులు విద్యాసంస్కారాన్ని పొందకుండా చేయడానికి అనేక విధాలైన నిరోధాలు భాషాభ్యాసంలో కలిగించారు. ఆర్యులు మనదేశానికివచ్చింది కొద్దిమంది. ఇక్కడున్న అధికసంఖ్యాకులైన ప్రజలపై తమ ఔన్నత్యాన్ని చిరస్థాయిగా స్థాపించడానికి ఇదొక ప్రధానమార్గం. భాషాభ్యాసం దుస్సాధ్యంచేయాలి. ఇదిక్షత్రియులు మొదలైన తరగబడగలిగిన వర్ణాలకోసం, ఇంక బానిసలై ఉన్నశూద్రులంటే వాళ్లెవరూ భాషాభ్యాసానికి ప్రయత్నం అయినా చేయకూడదు. అట్లాచేయడానికి ఎవరైనా ప్రయత్నిస్తే వారికి కఠినమైనశిక్షలు విధిస్తారు. అది శాసనోల్లంఘనం కిందవస్తుంది. శూద్రులపని సేవించడమేకాని ఆలోచనం విద్యాభ్యాసం కాదు. రామాయణంలో ఒకకథఉంది. దేశంలోకరువు వచ్చిందట. ధర్మదేవత నాలుగు కాళ్లమీద నడుస్తుండగా కరువు ఎందుకువచ్చిందా అని రాముడు తల్లడిల్లాట్ట. శూద్రుడొకడు బ్రహ్మతత్త్వాన్ని గురించి ఆలోచనచేస్తున్నాడు అంటే తపస్సు చేస్తున్నాడని రాముడికి తెలిసిందట. కరువు కలగడానికి ఇదేకారణం అని వసిష్ఠాది మునులందరూ నిర్ణయించారు. రాముడు ఆశూద్రుణ్ణి వెతుక్కుంటూవెళ్లి వాణ్ణి వధించాట్ట. విద్యాసమార్జనంగాని, ఆలోచన స్వాతంత్ర్యంకాని, అప్పటి ధర్మాలుకొప్పు Mazzini ని ప్రభుత్వం నిష్కారణంగా కారాగారంలో వేశారట. అతని తండ్రిజెనోఆలో శాస్త్రాచార్యుడు. నా కొడుకును నిష్కారణంగా ఎందుకు బాధించావని గవర్నరుగారిని అడిగాట్ట. "Your son walks Pensively on the outskirts of the city every day what business has he to think like that without our knowing the object of his thought" అని అతన్ని బంధించడానికి కారణం వివరించాట్ట. అది బానిసదినాలు బానిసయుగంలో భాష అధికారమందున్న అల్పసంఖ్యాకులనే అవలంబించి ఉంటుంది. కొంత ధర్మం మతధర్మం అయినప్పుడు ఏజాతి ఆకాల ధర్మాలను నిర్ణయించిందో ఆజాతిమతాన్ని అవలంబించిన తక్కిన వాళ్లందరకూ అభాషా ఆ ధర్మాలు అభావాలు భగవత్ప్రోక్తము లౌతవి. వాటిని ధిక్కరించడానికి సాధారణులు ఎవ్వరూ సాహసించరు. సాహసించినవారు మహాత్ములు.

గౌతమ బుద్ధుణ్ణి తీసుకొండి. అసమానత్వప్రబోధకమైన పూర్వపు మతాన్నతడు ధిక్కరించి సమానత్వాన్ని ప్రతిపాదించే మతాన్ని స్థాపించాడు. దానితోపాటు భాషలోకూడా తిరుగుబాటు తెచ్చాడు. దేశభాషలో సమస్త జ్ఞానాన్ని వెలువరచమన్నాడు. తాను ఊరూరతిరిగి దేశభాషల్లో ప్రజల్నందరినీ ప్రబోధించాడు. తన శిష్యులను పంపించాడు. బౌద్ధసంఘముల వ్యవహారమంతా దేశభాషల్లోను అంతులోను వ్యవహారికభాషలో ఉండాలని బుద్ధుడు శాసించాడు. పాళిభాషకు అప్పుడు అపరిమితమైన గౌరవం కలిగి తరువాత అశోకుడు దేశభాషల్లో బౌద్ధ ధర్మాలన్నీ శిలాశాసనాలుగా చెక్కించాడు. బౌద్ధ గ్రంథాలు చాలాకాలంవరకు పాళీభాషలోనే వెలువడ్డాయి. తరువాత బౌద్ధమతం సార్వజనీనత్వాన్ని కోలుపోయి తన తొల్లిపారిశుద్ధ్యాన్ని పోగొట్టుకొంది. దానితో తిరిగి వాఙ్మయం సాంస్కృతికమైపోయింది.

బౌద్ధమతం భారతదేశం అంతా వ్యాపించేసరికి ఆర్యమతస్థులలో అలజడిపుట్టింది. దేశభాషలు ప్రజల్లో కలిగించిన ప్రబోధాన్ని గుర్తెరిగి తామునూడా దేశభాషల్లో సామాన్యప్రజలకోసం పురాణాలను వెలువరించారు. ఇదికూడా గొప్ప తిరుగుబాటు, దీనికి అందరూ ఒప్పుకోలేదు. "పాయికపాల శాసనికి" అన్నపద్యం చూస్తే నన్నయ భారతాంధ్రీకరణానికి ఎంతో విరుద్ధభావంనాటి పండితులు చూపించినట్లు స్పష్టంగా కనిపిస్తుంది ఎలాగైతేనేమి పురాణాలు క్రమంగా తెలుగులోకి వచ్చేసరికి తెనుక్కి కొంతప్రాముఖ్యం వచ్చింది. గ్రంథాలు బయలుదేరేయి ఇనపగోట్లాలో పారిన మధ్యకాలపు సంస్కృత జలాల్లో ఈ భాషాలతలను పెంచేయి. తరువాత ఈ లతలన్నీ అంట్లు. ఈ అంట్లకు ఫలాలుకూడా తదనుగుణంగానే కలిగేయి, మన ఛందస్సు సంస్కృత ఛందస్సుకన్న కఠినమైపోయింది. వాళ్ల గ్రంథాల్లో ఉన్న సర్కసువిద్య అంతా ఆహారంగా మన గ్రంథాల్లోకూడా వచ్చింది.

మనదేశంతో పాటు ఇతరదేశాల్లోను భక్తిమతం ప్రబలింది భక్తిమతం సార్వజనీనికం కావడానికి ప్రయత్నం చేసింది. దానికి సంపూర్ణజయం కలిగింది. పదాలు, పాటలు, కీర్తనలు, దండకాలు. యక్షగానాలు, భాగవత నాటకాలు, హరికథలు, తత్త్వాలు మొదలైన విశాల వాఙ్మయం అంతా వ్యావహారిక భాషలో వెలువడ్డాయి. ఈవాఙ్మయం అంతా ౧౮, ౧౯ శతాబ్దాల్లో వెలువడింది. అప్పుడే దేశంలో నూతన భావాలు ఉత్పన్నమైన కాలం. ఈ భావపరిణామం భాషలో ప్రతిఫలించింది.

ఇరవైవశతాబ్దం మనదేశచరిత్రలో చాలా ముఖ్యమైనది. ఆంగ్లేయ ప్రభుత్వం రావడంవల్ల దేశంలో నూతనభావ విప్లవం కలిగింది. స్వాతంత్ర్యేచ్ఛగాఢమైంది. ప్రభుత్వంలో సార్వజనీనత్వం కావాలన్న వాంఛ ప్రబలమైంది దానితోపాటు దృష్టి వైశాల్యం, వివిధ భాషాతత్త్వజ్ఞానం కలగడంవల్ల భాషలోకూడా ఇలాంటిమార్పు కావాలని ఆందోళన బయలుదేరింది. ఇది మనదేశంలోనేకాదు భారతవర్షంలో అన్ని దేశాల్లోను ఈ ఆలజడి కలిగింది. టాగూరువంటి మహాకవులు బెంగాలులో ప్రజలభాషలోనే వ్రాస్తున్నారు. అందుకోసం వ్యావహారికభాషపై ఉన్న అంతు బెంగాలులో తొలిగిపోయింది. మనదేశంలో ముప్పై ఏళ్లక్రితం ప్రారంభం అయిన ఈవివాదం ఇప్పుడు అనేకపండితుల అంగీకారాన్ని పొంది బహుజనాదరణీకారాన్ని పొందింది. నవ్య రక్షకుని అయిన వీరేశలింగం పంతులుగారు. అద్భుత కవిబ్రహ్మలగు చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిలుగారు, ఉమాకాన్త విద్యాశేఖరులు, పేరి కాశీనాథ శాస్త్రిలుగారు వేటూరి ప్రభాకర శాస్త్రిగారు మున్నగు దిగ్గజములవంటి పండితులందరూ ఈ వాదాన్ని ఒప్పుకొన్నారు.

సుమారు ముప్ఫైఏళ్లనుండి గిడుగు రామమూర్తి పంతులుగారు వ్యావహారిక భాషా పునః ప్రతిష్ఠాపనం చేయడానికి చేసిన ప్రయత్నాలు లెక్కించాలంటే అది సాధ్యంకాదు. అవసరంకూడా లేదు. అది అందరికీ తెలిసిన విషయమే.

రామమూర్తి పంతులుగారు వ్యావహారిక భాషా పునః ప్రతిష్ఠాపనం చేయడానికి అవలంబించిన మార్గాల్లో నాలు ముఖ్యంగా కనిపిస్తున్నవి వారి వాదంలోని ఈనాల్గు మార్గాలను స

రెండవపేజి చూడుడు

వ్యావహారిక భాషావాదము

మొదటి పేజీ తరువాయి

త్యమైన ప్రత్యుత్తరం ఇవ్వలేకపోతే గ్రాంథిక వాదులవాదం స్థిరం అవుతుంది.

1. భాషాశాస్త్ర ప్రకారంగా ఇతర భాషా వాఙ్మయ చరిత్రలతో పోల్చి మన భాషాస్వరూపమును పరిశీలించి ఇతరభాషల్లో ప్రజాభాషలో వ్రాయడంవల్ల భాషాప్రయోజనం ఎలా చక్కగా నెరవేరిందో అనాదిగా మనకు కూడా ఎలా అనుసరణీయమో చూపించడం. ఈవాదాన్ని బలపరుస్తూ వారు వ్యా॥ అన్న గ్రంథం వ్రాశారు.

2. వ్యావహారికభాషలో గ్రంథరచన చేయడం పూర్వసంప్రదాయమనియు; గ్రాంథికగ్రంథము నెలకొల్పడానికి ప్రయత్నం చేసిన కొందరు పండితులు ఆభాషను ఎట్లు బుద్ధిపూర్వకముగ మార్చారో నిదర్శనపూర్వకంగా నిరూపించడం రెండో మార్గం. ఈవాదాన్ని బలపరుస్తూ వారు గద్యచింతామణి వ్రాశారు.

3. గ్రాంథికభాష. అని మనపండితులు వ్యవహరించేభాష కృత్రిమమైనదనీ, దానిస్వరూపం ఇదమిత్థమని నిర్ణయించడానికి వీలులేకుండా ఉన్నదనీ, గ్రాంథికభాషలో నిర్దుష్టంగా వ్రాసినగ్రంథం మచ్చుకి ఒకటైనా లేదనీ శోధించి నిరూపించడం. ఇది మూడో మార్గం. దాన్ని పురస్కరించుకొని వారు ఆంధ్రభాషాభిమానుల భేషజం అన్న గ్రంథం వ్రాశారు.

4. వ్యాకరణం ప్రయోగమూలమున, ఆంధ్రవాఙ్మయంలో ఉన్నగ్రంథాలన్నీ పరిశీలించి చూస్తుంటే అనేకప్రయోగాలను నిషేధిస్తూ ఉన్న వ్యాకరణాలు పండితులు తప్పుదారిని తొక్కుతున్నారని నిదర్శనపూర్వకంగా నిరూపించారు ఇది బాలకవి శరణ్యమన్న గ్రంథంలో వారు విస్తరించి వ్రాశారు.

సుమారు ముప్పైఏళ్లకృషికి ఫలితంగా వెలువడ్డ ఈపుస్తకాలు సమగ్రంగా చదవకుండా వ్యావహారికవాదాన్ని ఖండించడానికి ప్రయత్నించడం కూపస్థమండూక న్యాయంగా ఉంటుంది. చదివి

(1) వచనరచనలో వ్యావహారికభాష పూర్వసంప్రదాయం కాదంటారా అయితే కారణాలు చెప్పండి. గద్యచింతామణిలో ఉదాహరించబడ్డ పంచలకొద్దీగ్రంథాలు అబద్ధమంటారా మీవాదమే అబద్ధమౌతుంది

(2) భాషాతత్త్వం సరియైనది కాదంటారా, మీభాషాతత్త్వం ఏదో వివరించండి. అది మాభాషాతత్త్వవాదాన్ని ఎలా అబద్ధమని నిరూపించ గలుగుతుందో స్పష్టీకరించండి.

(3) నిర్దుష్టమైన గ్రాంథిక, మనబడగా గ్రంథాలున్నాయంటారా చూపించండి. వేదం వెంకటరాయ శాస్త్రిగారు వీరేశలింగం పంతులుగారు. కొక్కొండవారి గ్రంథాలు తప్పులతడకలన్నమాటకు ఏమిచెప్పగలిగితే చెప్పండి. రామమూర్తి పంతులుగారి భాషాభిప్రాయాల భేషజాలకు జవాబియ్యగలిగితే ఇయ్యండి. వారు ముగ్గురిని ఎందుకో మరి బ్రహ్మాణపంబా మల్లయ్యశాస్త్రిగారు, మల్లాది సూర్యనారాయణశాస్త్రి గారు వేదం వెంకట్రామశాస్త్రిగారు, శ్రీపాదవారు, వావిలికొలను వారు, పోసింపటివారు, సూచివారు, [illegible] తప్పులు వ్యాకరణపండితుల గ్రంథాలు చారిత్రాత్మకంగా దుష్టమైనవని రామమూర్తి పంతులుగారన్నారే వారిద్దేపు మీరు వకాల్తాపుచ్చుకొని జవాబివ్వండి.

"ఒక్కటైనా నిర్దుష్టమైన గ్రాంథిక గ్రంథము చూపించినందుకొక్కొక్కని ప్రతి [illegible] జయంతి రామయ్యపంతులుగారిద్వారా ఆంధ్రసాహిత్య పరిషత్తువారిని కోరినాను కాని నా కోరిక వ్యర్థమైనది." అని రామమూర్తి పంతులుగారు సంవత్సరాల క్రిందట ప్రకటించారు. ఇంతవరకు దానికి జవాబు రాలేదు మీరు ఆసవాలుకు జవాబు చెప్పండి

(4) గ్రావ్యాకరణాలు సూత్రాలు లక్ష్యం [illegible] దేవానికి కొరవన్నా ఋజువు చెయ్యగలిగితే ప్రయత్నించండి

అరబ్బుల శిబిరములు

అనువాదకులు

శ్రీయుత పి. యస్. శర్మగారు బి. ఏ. ఎల్. ఎల్. బి.

(దృశ్యము: ఫలనానగర బహిర్భాగము? అస్పష్టము)

రెండవ రేకు

దృశ్యము: మొదటిదే

[సుల్తాను, ఎడారినుండి వెంటబెట్టుకొని వచ్చిన కురంగేక్షణ ఎజ్నర్జా, ఒకరిప్రక్కన మరొకరు కూర్చొని యుందురు. ఎజ్నర్జా తనముఖమును వాల్చి యుండును.]

సుల్తాన్

సంవత్సరాను భవమునందేడియు నిలిచిరేదు. దాని నీడలు మాత్రము నిలిచియున్నవి. ఎంత ప్రయత్నించినను అవి తమ నైజశోభిజాపజాలమందే నున్నవి.

[సుల్తాన్ మెల్లగా లేచును. మంత్రి, జబ్రా ఒకరినొకరు చూచుకొనుచు ప్రవేశింతురు.]

మంత్రి

అతడు తప్పకవచ్చును. తప్పక వచ్చును.

జబ్రా

మధ్యాహ్నమైనదని నాతలంపు. మన శరీరసౌష్ఠవము మాయమైపోయినవి. శత్రువులు మనను చూచి నవ్వుచున్నారు. అతడు రానిచో నిశ్చయముగ మనము మరిచెనని నిశ్చయించుకొనవలసినదే.

[బెల్ నరబ్) అడూబు ప్రవేశింతురు]

మంత్రి

ప్రాతఃకాలమందిన తిరిగివచ్చును.

జబ్రా

మధ్యాహ్నమైపోయినది.

మంత్రి

అయిన నాతడు గతించియుండును లేక దొంగలు త్రోవ నడ్డగించియుందురు.

[మంత్రి, జబ్రా నిరాశతో తలలపై ధూళి జల్లికొందురు.]

బెల్ నరబ్ (అడూబ్ తో)

పరమాత్ముడు న్యాయమూర్తి.

(మంత్రి జబ్రాను సంబోధించి)

నేను సుల్తానును.

[సుల్తాను హస్తము ద్వారముపై నుండును. బెల్ నరబ్ మాట చెవిని పడగనే సోపానములు దిగి ఎజ్నర్జా సమీపించును, ఎజ్నర్జా ముఖమెత్తి అతని రాక కర్థము తెలియక చూచును. సుల్తాన్ బెల్ నరబ్, మంత్రి, జబ్రా వైపు చూచును. తన ముఖము నరబ్బులవలె కొద్దిగా కప్పుకొనును.]

మంత్రి

నీవేనా సుల్తాన్?

బెల్ నరబ్

నేనే సుల్తానును.

మంత్రి

ప్రభువొక సంవత్సరములో నెంతమారినాడు?

బెల్ నరబ్

ఎడారిలో మనుజుడు పరివర్తనమొందును. చాల పరివర్తన మొందును.

అడూబ్

అవును దొరగారూ, ఈతడే సుల్తాన్, సుల్తాన్ మారువేషముతో నెడారి ప్రవేశించినప్పటినుండి నేనే అతనికంటెను పోషించితిని. ఈతడే సుల్తాన్.

జబ్రా

ఇతడే సుల్తాన్. నేను సుల్తానును గుర్తింతును.

మంత్రి

నీవు సుల్తానును విశేషముగ చూడలేదు.

జబ్రా

నేను చాలసారులు చూచితిని.

బెల్ నరబ్

అవును మనము చాలసారులు కలిసితిమి.

మంత్రి

మీవెంటవచ్చిన వాడుకాక మరెవడైన మిమ్ముగుర్తింపగలిగిన మాకందరికిని దేవరవిషయము నమ్మకమగును.

బెల్ నరబ్

అది అనవసరము. నేనే సుల్తానును.

(సుల్తాన్ లేచి తన చేతినిచూచి)

సుల్తాన్

పవిత్రమగు మక్కాలో మే మతనిని సుల్తానుగా చూచియుంటిమి.

బెల్ నరబ్

అవును. నేనివ్యక్తిని మక్కాలో చూచితిని.

(మంత్రి సభ్రమతతో వంగి)

క్షమింపుడు, దేవరా, ఎడారి మిమ్ముల జాలమార్చినది.

జబ్రా

నేను దేవరను గుర్తించితిని.

అడూబ్

నేనును.

బెల్ నరబ్ (సుల్తానును చూపుచు)

అతనిని తగినవిధమున బహుమానించుడు రాచనగరునందేదైన నాతనికి పనిరజ్జాపుడు

మంత్రి

చిత్తము దేవరా

సుల్తాన్

నేనొంటెల ద్రోలువాడను ఒంటెల పంచేరుదును

మంత్రి

నీయిష్టము

[బెల్ నరబ్, అడూబ్, మంత్రి, జబ్రా ద్వారములో నదృశ్యము]

ఎజ్నర్జా

బాగు, బాగు. దీనికి ప్రతిఫలమానందము వారికి సుల్తాన్ లభించినాడు. మనమిక బిరసన్ముఖులమగుదము.

ఎజ్నర్జా

మీరు పిచ్చివారు

సుల్తాను

పిచ్చిసుల్తాను నొకనిని పొందిరి.

ఎజ్నర్జా

భిక్షు మధ్యమున జీవితయాత్ర కొడిగట్టుకొనువాడు పిచ్చివాడుకాక మరెవడగును.

సుల్తాన్

కొందరు పుట్టుకతో సుల్తానులు. కానీతడు సుల్తాను పదవిని గడించెను.

ఎజ్నర్జా

రమ్ము, వారిని వదలెదము.

సుల్తాన్

మనము తిరిగి వెడలెదము.

ఎజ్నర్జా

మావారల శిబిరమునకు మరలుదము.

సుల్తాన్

మనవారలకు కొంతదూరమున మనము చిన్న శిబిరమొకటి వేరుగ వేసుకొందము.

ఎజ్నర్జా

మనము మరల నుషఃకాల మారుత రాగమునకు శ్రుతిగల్పు సైకతకణికల పరుగిడుట చూడగలము.

సుల్తాన్

సాయం సమయమున, అరుణ కిరణుడస్తమించువేళ మన కెన్నటికిని గతదిన వ్యామోహముండబోదు.

ఎజ్నర్జా

రజనీ సాంగత్యమున నేను తారలను ఆకాశము పైపు మరల్చినంతన నావి నీలమంతలములలో సనాతనములును సహజ సౌందర్య సమ్మిళితములును అగు తారకలు ప్రతిబింబించు, మెరయుచు, ప్రపంచమునందలి రాజకుమారికలనందరి నీర్ష్యాలోలుర జేసివేయును.

సమాప్తము.

కనుపర్తి అబ్బయామాత్యుడు వ్రాసిన "చెల్లునటంచు ఒక్కొకవి చేసినలక్ష్యము యొక్కరీత్యలన్, వెల్లమిసేసి రోగి చెప్పగబూందకవిస్తరంబునన్ కొన్నిటికిలక్షణం చేయవయ్యా అన్న మాటలు. నురవకుండాను.

ఇన్నిమాటలన్న మీరు జవాబియ్యగలిగితే మీరు చెప్పినవాదం సరియైనదౌతుంది. లేకపోతే వ్యర్థం అవుతుంది, ఉత్తమాటలతో ప్రయోజనంలేదు. అహంభావంతో వాదిస్తే అంతకన్నా ప్రయోజనంలేదు. జిజ్ఞాసువుల్లా ఈవిషయాన్ని విమర్శించి చూడండి. రామమూర్తి పంతులుగారివాదం జాగ్రత్తగా చదవండి. సందేహాలుంటే ఒక ఉత్తరం వ్రాసిచూడండి. జవాబిస్తారు. మీరు సత్యమును తట్టుకుండా దానివిఅలంబించండి అహంకారం భాషావిషయంలోకూడా దూష్యమేఅని మనవిచేసుకుంటున్నాను

నిజాంరాష్ట్ర

ఆనువంశికాయుర్వేద వైద్య సమ్మేళనము

(విలేఖరి)

౧౬ బహామను శుక్రవారమునాడు రావు కోటు [హైదరాబాదు]లోని వెస్లియను ఆసెంబ్లీహాలులో సాయంత్రము ౭ గంటలవేళ ఆయుర్వేద వైద్యుల సమ్మేళనము జరిగెను. ప్రొఫెసరు డి. రంగాచార్లు, యల్.డి.డి. ఇత్యాది బిరుదాంకితులు దయచేసిరి. వీరు అఖిలభారత అను వంశికాయుర్వేద వైద్యసంఘము [గుంటూరు]నకు అధ్యక్షులు. ఆ సంఘమునకు మన హైదరాబాదురాజ్యపు శాఖ నగరమున గలదు, దాని పక్షముననే ఈసభ సమావేశ పరుప బడినది.

శ్రీ డాక్టరు ముత్యాలగోవిందరాజులు నాయుడుగారు అధ్యక్షత వహించిరి. ప్రారంభమున నొక క్రైస్తవసోదరుడు మధురస్వరమున ఫిడేలుపైన గీతముపాడెను. తరువాత, డాక్టరు ఆర్థరుగారు హైదరాబాదు శాఖయొక్క కార్యనివేదికను అంగ్లమునచదివి వినుపించిరి. డాక్టరు రంగాచారిగారికి సన్మానపత్రము సమర్పింపబడినది. ఇంగ్లీషులో పద్యములు ప్రశంసారూపమున చదువబడెను. మలబారు డాక్టరుగారు తెనుగున మంచివ్యాసమును ఆయుర్వేదముయొక్క ప్రాధాన్యతనుగురించియు, డాక్టరు రంగాచారిగారి సేవనుగూర్చియు చదివిరి. డాక్టరు రంగాచారిగారి ఇంగ్లీషుఉపన్యాసము చదువబడెను. దాని ముద్రితప్రతులు ముందుగానే పంచిపెట్టిరి. తరువాత రంగాచారిగారు సుమారు ౨౦మంది ఆయుర్వేద వైద్యులకు యోగ్యతాపత్రములు అచ్చువి ఒక్కొక్కరినిపిలిచి పంచిపెట్టిరి. ఈపత్రములు పొందినవారిలో నలుగురు మహమ్మదీయులు, నలుగురు స్త్రీలు కొందరు క్రైస్తవులు వీరిలో శ్రీమతి టి. వరలక్ష్మమ్మగారుకూడ కలరు. నిజామాబాదు వాస్తవ్యులగు శ్రీయుత పేరోజీగారికి ఆయుర్వేద వైద్య విషయమున చేసినసేవకుగాను డాక్టరు రంగాచారిగారు బంగారుపతకము బహుమానమొసంగిరి. తరువాత డాక్టరు నాయుడుగారు ఉపసంహారోపన్యాసమొనర్చిరి. ఆయుర్వేద వైద్యముయొక్క తత్వములయెడ తమవిశ్వాసమును తెలిపిరి. ఈసభలో మన క్రైస్తవసోదరులు తీసికొనినపాలు

బజారు ధరలు

దడువై రామన్నగారు

(హైదరాబాదు ఉస్మానుగంజు)

౧౯—౩—౧౯౩౫

		ప్లా 1కి రు.అ.ప
బక్షీ గోధుమలు		,,౧-౨౪-౧౩
గోధుమలు జెలాల్య మొ॥		,,౧-౨-౧-౨౪
బియ్యము దొడ్డువి మొ॥		,,౧-౨౪-౧౩౪
,, నావకరాలు క్రొత్తవి		,, ౧౩౪-౧౮
,, డిటో పాతవి		,, ౧౬-౧౬౪
,, కిచిసాంబాలు కొత్తవి		,,౧౮౪-౧౨
,, రామ సాగరాలు కొత్తవి		,, ౧౩-౧౩౪
,, కిచోడీలు మొదలు		,, ౨౮-౨౭
కందులు	పెద్దవి	,, ౧౦-౧౦౪
కందిపప్పు	పెద్దది	,, ౧౨-౧౮౪
పచ్చపెసలు		,, ౧౦-౧౦౪
పెసరపప్పు		,,౧౮౪-౧౨
నల్లపెసలు		,, ౭౧-౭౪
మినుములు		,,౭౪-౭౪౭
మినప పప్పు		,, ౧౮-౧౮౪
ఉలవలు		,, ౬౧-౬౪
జొన్నలు		,, ౭౪-౧౧
శెనగలు		,, ౧-౨౪-౧౩
సెనగలు		,, ౯౪-౧౦
పప్పు		,,౧-౨౪-౧౩
తవుడు		,, ౨౪-౮
పత్తిగింజలు		,, ౭-౭౪
అలచందలు		,, ౯-౯
ఆముదములు		,, ౭౧-౭౪
బటానాలు		,, ౭౧-౭౪
బెల్లము		,, ౧౩౪-౧౮౪
ఎఱ్ఱ చక్కెర		,, ౧౯-౧౯౪
తెల్ల చక్కెర	శే ౪౦కి	,, ౧-౨౧-౨౪
మదరాసు చక్కెర దొడ్డువి		,,౧-౨౪-౧-౨౪
వేరుసెనగ గింజలు చిన్నవి		,, ౧౩-౧౩
పసుపు		,, ౧౩-౧౮౪
మిరప కాయలు మొదలు		,, ౨౦-౨౨
చింతపండు	మొ॥	,, ౧౬-౧౭
మెంతులు మంచివి 16 సేర్లకు		౨౪-౨౪౭
అల్లం	12సేర్లకు మొదల	౧౪-౧౪
నెయ్యి		౮-౨-౮౮
వుల్లిగడ్డ	,,	౭౪-౯
యొల్లిగడ్డ	,,	౨౪-౩॥
మెంతులు	,,	౨౪-౨౪౭
వేరుసెనగనూనె	,,	౮-

ప్రశంసార్హము, అంగముత్తుగారను ఆయుర్వేద వైద్యుడు [సికింద్రాబాదు] గారు తెనుగున మంచిపద్యములువ్రాసి చదివిరి. సభ ౯॥ గంటలకు సమాప్తమైనది.

హకీం అందరు బయటికి వచ్చునప్పుడు, నారాయణదాసు గారును సికింద్రాబాదు వైద్యులగు హకీం నూరజాప్రసాదుగారును సభాచర్యలు ఇంగ్లీషులో జరిగినందున తమకు తెలియలేదనియు, తమకాలము వృథపుచ్చిరనియుచిగరగాప్రకటించిరి! ఆసభా నిర్వాహకులువచ్చి వారిని శాంతులుగజేసిరి.

మరునాడు శ్రీయుత నారాయణదాసు గారి పక్షమువారును ఆర్థరుగారి పక్షమువారును కలిసికొని పరస్పరాభిప్రాయముల తెలుపుకొని సమాధానపడిరనియు, ఇరుపక్షములవారును కలిసి మనపెద్దలకాలపుదగు నీయుత్తమ వైద్యవిధానమును ప్రోత్సహించుదమనియు నిశ్చయించుకొనిరని శుభవార్త తెలిసినది. ఇదియే యుత్తమవిధానము.

న్యాయవాద పరీక్షలు

రోజుకు రెండుప్రశ్నపత్రము లన్నదియెడ అసమ్మతి

ఎప్పటివలె రోజుకొకరు ప్రశ్నపత్రముగాక ఈసంవత్సరము రోజునకురెండు ప్రశ్నపత్రము లివ్వ బడుటను నిర్ణయమైనందున, కొందరభ్యర్థులు ఈనిర్ణయమును వ్యతిరేకించి, ఎప్పటివలెనుంచుటకు హైకోర్టువారలకు విన్నపలేఖలనంపిరని తెలియుచున్నది.

ఆయుర్వేద వైద్య పరీక్షలు

ఆర్య వైద్య విద్యాపీఠ సంబంధితములగు భిషగ్రాజ ఆయుర్వేద విద్యాభూషణ, వైద్యరత్న పరీక్షలను ఉత్తరసర్కారులలో ఆయిదు సంవత్సరములనుండి నిర్వహించుచున్న ఆంధ్ర కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సువారు నిజాంరాష్ట్రమునందును పరిసరములందును గల ఆయుర్వేద వైద్యుల ప్రోత్సహించుకొఱకు అవసరమగుచోట్లను పరీక్షాకేంద్రములు నేర్పరచుటకును, స్వయముగగూడ నేర్పరచుటకును, నిశ్చయించియున్నారు. ౧౯౩౬ సం॥ పరీక్షలు త్వరలో జరుగవలసి యున్నవి. పరీక్షల నిబంధనలకొఱకును యితర వివరములకును యిట్లు వ్రాసికొనవలెను.

ఆంధ్ర కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు (రిజస్టర్డు)
గాంధీనగరం, బెజవాడ.

గోలకొండపత్రిక

యువనామ సం॥ పుష్య శు॥ ౧

గురువారము

హోరుగారి రాజీనామా

బ్రిటిషు ప్రభుత్వ విదేశాంగ మంత్రియగు సర్ సేమ్యుయల్ హోరుగారి రాజీనామా బ్రిటిషుదేశ చరిత్రయందే గాక అంతర్జాతీయ చరిత్రయందును ఎన్నటికిని మఱువరాని గొప్ప ఘట్టముగా నుండగలదు. హోరుగారు ఫ్రెంచు ప్రభుత్వ ప్రధాన మంత్రియగు లవల్ గారితోకలసి ఇటలీ అబిసీనియాల యుద్ధమును శాంతింపజేయుటకై మార్గములనాలోచించి, గావించిన సంధిసూచనలవిషయములు బ్రిటిష ప్రజలలో యింతసంక్షోభము కలిగించునని తాను అనుమానించియుండలేదని పార్లమెంటులో ప్రధానమంత్రియగు బాల్డ్విను పలికిన మాటలో హోరుగారి రాజీనామా అర్థము గర్భితమై యున్నది.

హోరుగారు మంత్రిపదవికి రాజీనామా నీయవలసివచ్చినదియెందుకు? "లవలు—హోరు సంధిసూచనలు" అనువాటి నిర్మాణమునకు కారకుడైన కారణమునను, ఆసూచనలు బ్రిటను దేశములో అన్ని మూలలనుండియు ప్రజలచేతను పత్రికలచేతను అక్రమమైనవని దూషింపబడుటచేతను, యిట్లు తానుచేసిన పనియందు తనను యెన్నుకొనిన ప్రజలకు విశ్వాసములేదని తనకు స్పష్టముగుటచేతను, అట్టివిశ్వాసములేక యిక తాను పరిపాలన సాగించుట దుష్కరమని తోచుటచేతను రాజీనామా ఇచ్చెదయ్యెను. ఇట్టివన్నివేళము ఎంతో చాల అరుదు. సాధారణముగా పార్లమెంటులో ప్రభుత్వమువారి మాటయే సాగుచుండును. అందువలన చిరకాలము యిట్టి అలవాటుచే తాను గావించు సంధిసూచనలు ప్రజల ఆక్షేపణకు గుఱికావుకదా యను నమ్మకముతో హోరుగారు ఆసూచనలను ఆమోదించియుండిరి. ప్రజలు యింత గాకము అడుగనచ్చిరా, లవలును తాను చేసిన విధానము ప్రజలకెట్లు నచ్చును హోరుగారి నిశ్చయముఅంతయు యుండవచ్చును. కాని ప్రజలు ఈ సూచనలు యేదేశము జాతిసమితిచే దోషియనినిర్ణయించబడెనో, ఆయిటలీదేశమునకు అన్యాయముగా అబిసీనియాలో అధిక భాగమును పంచిపెట్టుచున్న వనియు, తక్కిన భాగములో జాతిసమితి పరిపాలన నెలకొల్పబడుటద్వారా అబిసీనియాయొక్క స్వాతంత్ర్యము చెడగొట్టబడుచున్నదనియు, యిది యితీవల యెన్నికలలో ప్రభుత్వపక్షమువారు ప్రజలకుచేసినవాగ్దానములకు విరుద్ధమనియు తలచిరి. హోరుగారు యీ ప్రజాభిప్రాయమును తలవంచి స్వీకరించి రాజీనామానుఇచ్చుటగుట అన్ని ప్రభుత్వములకు ఆదర్శముగ నుండదగినది.

ప్రజాభిప్రాయములను చూచి ప్రభుత్వమువారు ఆసంధిసూచనలను పూర్తిగా మానుకొనవలసి వచ్చినది. ఇప్పుడు దోషి దేశముపై ఆంక్షలనే సాగించుటకు నిర్ణయించబడినది. అంతర్జాతీయ నైతిక బలమునకు యీవిధముగా బ్రిటిషు ప్రజాభిప్రాయము తోడ్పడినది. అంతర్జాతీయ ప్రపంచమందు బ్రిటను పలుకుబడిగొప్పది. అందుచే హోరు—లవలుగార్ల సంధి సూచనలు బ్రిటిషు ప్రజామోదము బడసియున్నచో అంతర్జాతీయ నైతిక వ్యవస్థకు పక్షవాతము తగిలినట్లయ్యెను. ఇపుడా దురదృష్టము తాత్కాలికముగానైన తప్పినదని యెంచవచ్చును. ఎలనన ఇటలీపై ఆంక్షలను బలపరచుటకును, అందుచే యిటలీబ్రిటనును యెదిరించినచో దానికి సిద్ధముగా నుండుటకును బ్రిటిషు ప్రభుత్వము నిర్ణయించుకొనినది.

టెలిఫోను దొంగ

సికిందరాబాదు అబ్బక్షిడ్డి స్ట్రీటులోని ఒకదుకాణమునకు మారుపేరుతో ఒకడు టెలిఫోనులో మాట్లాడెను. అందుతాను రెవరెండు స్యాకెటునని ఒకలోటుపెట్టె కొన్నిగొంగిళ్లను మానాకుపంపుమని గోరెను కొనిదుకాణమువారు మీరెస్వతఃవచ్చియైనను, లేక ఇంకెవరినైన పంపియైనను తీసికవెళ్లవచ్చునని చెప్పగా, ఒకడు వచ్చి రెవరెండుస్యాకెటుగారి సంతకముజేసి వస్తువులు తీసికవెళ్లెను. అంతదుకాణమువారు స్యాకెటుగారికి బిల్లుపంపగా, ఈసంగతి తెలిసినది.

స్థిరము

శ్రీయుతులు అబ్దుల్ గఫ్ఫారు మహాకరీ, ఓ వి. నాయర్ గారలు అసిస్టెంటుసర్జను పదవిపై [౨౦౦/౫౦-౫ నుండి ४००] వేతనము నుజ్జము-దర్జీలకై ౫౦రూ. అలవెన్సుతో స్థిరపరుపడిరి.

క్రొత్తసచిత్రమాసపత్రిక

జిమాబిలాండ్ అనునొకసచిత్రమాసపత్రిక మిస్టర్ ఎల్. సి. భులాగారి సంపాదకత్వమున సికిందరాబాదునుండి వెలువడనున్నదనియు, ఇందు ఉర్దూ ఇంగ్లీషు రెండుభాషలుండుననియు ఇదికేవలము సినిమావిషయములకొరకే నిర్దేశింపబడినదనియు తెలియుచున్నది.

సెలవులలోరకుక శాఖకార్యాలయము పనికాలము

౨౨-౨౫-౨౬ జనవరులు పండగసెలవులు. వినా అవసరకార్యనిర్వహణకై పై శాఖా కార్యాలయము ౧౦-౨ వరకు తెరవబడియుండును.

నిజాం రాష్ట్ర

చతుర్థాంధ్ర మహాసభ

సిరిసిల్ల (కరీంనగరము జిల్లా)

మహిళా మహాసభ కూడ జరుగును.

అధ్యక్షుడు శ్రీయుత	అధ్యక్షురాలు శ్రీమతి
మా. హనుమంతరావుగారు	మా. మాణిక్యమ్మగారు

యువసం॥ పుష్య శు॥ ౫, ౬, ౭, ౮.

౨౬, ౨౭. ౨౮. బహిమను ౧౩४౫ ఫ. ౩౦, ౩౧ డిసంబరు ౧౯౩౫

౧ జనవరి ౧౯౩౬ సోమ, మంగళ, బుధవారములు

నిజాంరాష్ట్రాంధ్ర సోదర సోదరీమణులందరును పాల్గొన ప్రార్థితులు.

అప్పునూరి. వేణుగోపాలరావు ఆహ్వానసంఘ అధ్యక్షుడు	కొడిమేల భూమయ్య, ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శి.

ప్రయాణీకుల మోటారుసౌకర్యములు నాల్గురూపాయీలుమాత్రమే

ఇదివరకు ప్రకటించినట్లుగా ముందుగానే మహాసభకువచ్చువారు తమ నామములు నిర్ణీత తేది లోగా (౨౨-౧౨-३५) ఒక్కరూపాయి ముందుగా యిచ్చి రిజిష్టర్ చేయుగలిగినవారికే పైసౌకర్యము గలుగును నిర్ణయతేదులు దాటిన తరువాత వచ్చుటకు ఉద్దేశించువారితో ౫రూపాయిలు తీసికొనబడును. గావున ఆంధ్రసోదరులందరు ముందుగానే నిర్ణయతేదీలోగా రిజష్టరు చేసికొనుట బాగుండును.

ఇట్లు

భోజ్జం నరసింహులు

390 ఈసామియాబజారు హైద్రాబాదు

తహశీల్దారు రైతుసంఘము నేర్పరచుట

ఉస్మానాబాదు జిల్లాలోని పరెండా తాలూకా తహశీల్దారగు శ్రీయుత ఖాయంఖాని గోవిందరావు బి. ఏ. గారు ఉప్పలాయి అనుగ్రామమునకు దౌరాపై వేగిరి. అచటచుట్టు ౫-౬ గ్రామముల రైతులుగూడిరి. స్వయంసహాయము మితవ్యయము సహకారమునుగూర్చి వారందరికి తహశీల్దారుగారు బోధించిరి అప్పుడే హింగనుగాపుం రైతులు గ్రామసంఘమును స్థాపింప నుద్యుక్తులైరి. అంతసహకారశాఖ ఆర్గనైజరు స్థాపనాకార్యక్రమము మొదలుపెట్టినాడు.

పాలిచ్చుజంతువుల ప్రదర్శనము

ఇస్ఫందారు నెలలో ప్రభుత్వపశువైద్య శాఖపక్షమున ఉద్గీరు, (బీదరుజిల్లా) పాలిచ్చుజంతువుల ప్రదర్శనము జేయబడును. ఇందు మన నైజాంజేశములోనే పుట్టిపెరిగిన జంతువులు ప్రదర్శించుటకును, పోటీలలోపాల్గొని బహుమతి పొందుటకునువీలుండును సంపూర్ణకార్యక్రమము ముందుప్రకటింపబడును.

సామానురైలునుఆపుటకు సుంకపుశాఖవారికి అధికారము

రాయచూరునుండి సోలాపూరువరకు

సామానురైలుబండి [గుడ్సుట్రెయిను] ఆగనటువంటి చిన్నస్టేషనులపై తనిఖీ జేయుటకు, నైజాంప్రభుత్వపుసుంకపుశాఖఅధికారులకు అధికారమివ్వవలయునను ప్రతిపాదనను జి. ఐ. పి. రైల్వేట్రాఫికుమ్యానేజరుగారుఆమోదించిరి.

ఒప్పుడీకొనెను

౧౯ జనమునరోజు మచికమానువద్ద రైల్వేమోటారు ఒప్పటాష్గాతోఢీకొనెను వెంటనే రక్షకశాఖవారు చర్యపుచ్చుకొనిరి.

ప్లేగుశాఖ ఉపన్యాసములు

ఈక్రిందిప్రదేశములలో ప్లేగునుగూర్చి సాయంత్రం ఏడుగంటలకు ఉపన్యాసము లివ్వబడును వానరాకున్నచో అని ప్లేగుకమిషనరుగారు తెలియచేయుచున్నారు. ఇస్ఫందారునెలలో ఖుత్బిగూడా ౧ గౌలీగూడా ౭ కాచిగూడా ౧౮ లోపలిదబీరుపురం ౧౯ లోపలిఫత్తె దర్వాజా ౨౮ అవలిలాల్ దర్వాజా ౨౯

హర్రాజు (వేలము)

ఒక అంతస్తు ఘట్టితనముగల బంగలా.

అప్పుడే సెబార ఖతం. తంటాతగాదాలేనిఇల్లు. ౨౩బహమన్ ౧౩४౫ఫ. ఆదివారము పగలు మూడు గంటలకు మాల్రాలీరోడ్డున ప్లేగుదవాఖాన సమీపమున ఉస్మానియా యూనివర్సిటి సడకుపైనగలబంగలా వేలము జరుగును. ఒంటిఅంతస్తు బంగలా స్త్రీపురుషులకు నివాసయోగ్యమైనది. క్రొత్తపద్ధతులపై కట్టబడినది. పెద్దకాంపౌండు గలది. ఇంచుమించు ౩౦౦౦ గజముల వైశాల్యము గలది. దీనిలో సయ్యదు రహీముద్దీన్ సా॥ మదద్గారు సేగ టేక్సు నివసించుచున్నారు. అప్పుడే పూర్తిగా వేలము కాగలదు. నేటికాలపు అవసరములగు నీటిగొట్టాలు—విద్యుచ్ఛక్తి కొద్దికాలంలోనే ఆటంకగుండా పోగలవు. సంపూర్ణప్రకటన పటముతోసహా వేరే ప్రకటింపబడినది.

ఇట్లు

శ్రీమదన్ రామెలాలా గోవర్ధనదాసు.

కమీషన్ ఏజంటు, సుల్తానుబజారు.

[illegible] ఇంటినెంబరు ౫౯౩.

భగేలా కష్టముల నివారించు శాసనము

త్వరలో నిర్మించుటకై ప్రభుత్వమువారి ఆలోచన

ఋణబాధలను తగ్గించు యితర రాష్ట్ర శాసనముల పరిశీలన

ఆడిషనల్ రెవిన్యూ సెక్రటరీయొక్క పనులు

ఆయన్ ... శాసనసభలో చర్చించబడి ... ముగిసినది. పూర్వము, హి.ఘ.హి. నిజాం ప్రభువుగారి ఫర్మానాచే ఆడిషనల్ రెవిన్యూ సెక్రటరీగా నియోజించబడినారు. ఈపదవియందు వారు చేయవలసిన పనులలో యిప్పుడు అబ్కారీశాఖలో జరుగుచున్న సంస్కరణములన్నిటిని పూర్తి చేయుటలో తోడ్పడుటయేగాక యీ క్రిందిప్రత్యేక విచారణలుకూడ చేయుచున్నవి:—

[౧] ప్రభుత్వపు ఆదాయశాఖవారును, న్యాయశాఖవారును, వ్యవసాయకుల హక్కులను విధులను సమానముగా సంరక్షించవలెనని, ... రాష్ట్రములలోను, బొంబాయిరాష్ట్రములోను అమలులోనున్నటువంటి హక్కులరికార్డు (Record of Rights) విధానమును, యీరాష్ట్రములోకూడ అందుముఖ్యముగా మరట్వాడా జిల్లాలలో, ఉంచుటకు చిరకాలమునుండియు వకీలువారలు కోరుచున్నారు. కొద్దికాలములో హక్కుల రికార్డు చిత్తు శాసనము (Record of Rights Bill) ఒకటి శాసనసభలో ప్రవేశ పెట్టబడగలదు. ఇదివరకు బొంబాయి ప్రభుత్వమునుండి మంచి అనుభవశాలియగు అధికారియొకడు రప్పించబడినాడు. చిత్తుశాసనము శాసనసభవారిచే ఆమోదించబడి శాసనముగా నే ఉస్మానాబాదు జిల్లాలో సన్నిప్రారంభమగును. క్రమక్రమముగా యీహక్కులరికార్డు యీ రాజ్యమునందన్ని జిల్లాలలోను అమలుపరచబడగలదనియు, యీక్రొత్త పద్ధతివలన బేరారులోను బొంబాయి రాష్ట్రములోను కలిగిన గొప్పలా... ...భములు మనరాష్ట్రమందలి వ్యవసాయకులకును కలుగగలవనియు ప్రభుత్వమువారికాశ.

[౨] అయిదారేండ్లక్రింద ఆర్థికమాన్ద్యమేర్పడయిందువలన ప్రతివస్తువుయొక్క ధరయు తగ్గుటకు ప్రారంభించినప్పటినుండియు, వ్యవసాయకుల ఋణభారమును తగ్గించుటయెట్లను సమస్యనుగూర్చి ప్రభుత్వపు ఆదాయశాఖవారు నిరంతరము ఆలోచించుచున్నారు. ఈ సమస్యనుగూర్చి బ్రిటిషిండియాలో ప్రత్యేక శ్రద్ధతోను యిక్కడికంటె యెక్కువ శ్రమతోను ఆలోచనలు చేయబడినవి. తత్ఫలితముగా యిప్పుడు యీసమస్యను పరిష్కరించుటకు ఖండితమైన ఒక్క మార్గము దానియందిట్టి ఆది ... దనియు, ఎన్నివిధముల సీలుగుతో అన్నివిధముల శ్రమపడి తీర్చవలెననియు సాధారణముగా అందరును అంగీకరించినారు. మ.ఘ.వ. ప్రభువుగారు వ్యవసాయకుల ఋణభార విమోచనపు ... ఫన నొకదానిని ౧౩౪౧ఫ. మరియు ౧౩౪౨ ఫ. లను మంజూరు చేసియుండిరి. ఇటీవలనే యీనిబంధన ౧౩౪౫ ఫ, మొదలుకొని మరిమూడేండ్లకాలమువరకు అమలు చేయబడిన ది. ఈనిబంధనావళిలో నొసగబడిన సంరక్షణములను యిప్పటికంటె యెక్కువమందికి తెలియునట్లు చేయుటయు; యీ నిబంధనలవలన యేపాటి ప్రయోజనము కలుగుచున్నదో గను... ...గించుటయు యీ ప్రత్యేకాధికారి యొక్క పనులై యుండవగలవు. అంతేగాక, బ్రిటిషిండియాలో వ్యవసాయకుల ఋణభారము తగ్గించుటకై యిటీవలచేయబడిన కొన్ని శాసనములు, వాటివలనితోపాటు, గుంటూరుజిల్లాలో ... పరిశీలించవలసియుండును. విశేషముగా మధ్యపరగణాలందలి ఋణపరిష్కార శాసనము [Debt Conciliation Act] వడ్డీవ్యాపారుల శాసనము, అధిక వడ్డీల ... వంటి శాసనములలో చేరినవే.

౩. ౧౩౪౨ఫ.లో భూముల అన్యాక్రాంతములను సంబంధించిన నిబంధనయొకటి శాసించబడెను కాని అది యింతవరకు యేజిల్లాలోను అమలుపరచ బడలేదు. మొదట పరీక్షగా యీశాసనమును ఒకటిరెండు జిల్లాలలో అమలుపరచుటకై యేర్పాటులో నున్నది. అమలుపరచినప్పుడు, దానిఫలితములను, దాని ఉద్దేశములు యెంతవరకు నెరవేరుచున్నదియు ప్రభుత్వమువారు యెప్పటికప్పుడు తెలిసికొనుచుండుట అవసరము.

౪. కొంతకాలమునుంచి ప్రభుత్వమువారు "భగేలా పద్ధతి" లేక "గాయిద వాండ్లు" [ఋణగ్రస్తులైన వ్యవసాయకులు] సంబంధమైన సమస్యనుగూర్చి ఆలోచించుచున్నారు. ఇటువంటి వ్యవసాయకుల కష్టములను తొలగించగల ఒకనిబంధనావళిచేయు విషయమును గూర్చి ఆలోచన జరుగుచున్నది. ఈనిబంధన అమోదించబడినప్పుడు అదెట్లు పనిచేయునో, దానిలో చేయబడిన యేర్పాట్లను లగాయిదివాండ్లకు తెలియజేయుటయు యిప్పుడు ప్రారంభించబడనున్న ప్రత్యేక విచారణలలో చేరును.

—ప్రభుత్వ ప్రకటనశాఖ నుండి

పింగిలి జనార్దనరెడ్డి వ్యాయామక్రీడలు

౧. ఈ క్రీడలయందు రెడ్డి విద్యార్థులుమాత్రమే పాలుగొనవలయును.
౨. క్రింద నుదహరింపబడిన విషయములయందు పోటీలు జరుపబడును
౧. మల్లయుద్ధము (కుస్తీ)
౨. ౧౦౦ గజముల పరుగు.
౩. ౨౨౦ గజముల పరుగు.
౪. ౪౪౦ గజముల పరుగు.
౫. ౮౮౦ ,, ,,
౬. ఊర్ధ్వఝంప. (High jump)
౭. దీర్ఘఝంప. (Long jump)
౮. దండఝంప, (Pole jump)
౯. ఒకమైలు పరుగు.(One mile race)
౧౦. హాకీ
౩. అభ్యర్థులుగా నుండగోరువా రందరు రెడ్డి వసతిగృహముసందలి శ్రీయుత కే. వి. రామచంద్రారెడ్డి బి. ఏ. గారికి ౬ వ జనవరి ౧౯౩౬ తేదీలోగ తమ దరఖాస్తుల పంపుకొనవలయును. దరఖాస్తులో నామా, ఎచ్చట, ఏతరగతిలో విద్యార్థిగ నున్నది వివరముగ తెలుపవలయును, దరఖాస్తులో స్కూలుయొక్కగాని, కళాశాల యొక్కగాని ప్రధానోపాధ్యాయుని సంతకము విద్యార్థిగనున్నట్లు సర్టిఫికేటు నంపవలయును.
౪. హాకీ పోటీకి టీముగ రావలయును. రెండు టీములకు తక్కువవచ్చిన పోటిజరుపబడదు.
అభ్యర్థుల ప్రవేశమును పేమియు నీయ నవసరము లేదు.
పోటీలన్నియు నైజాంకాలేజి హాకీ గ్రౌండుయందు ౯-౧౦ జనవరి ౧౯౩౬ తేదీలయందు ఉదయముగాని, సాయంత్రముగాని జరుపబడును. కాలవివరములు ౬ వ జనవరినాడు సాయంత్రము రెడ్డివసతిగృహములో తెలుపబడును
౧ సంఖ్యగలమల్లయుద్ధము నకు వలుగురు అభ్యర్థులు వచ్చినచో గాని జరుపబడదు ఇది రెడ్డివసతిగృహములో జరుపబడును
అయిదు అంగుళములకు తక్కువపిత్తులవారికి పై మొత్తము పోటీలయందు ప్రత్యేకముగ పోటీలు జరుపబడును.
మిగతవివరములు శ్రీయుత కే. వి. రామచంద్రారెడ్డి బి. ఏ. గారిచె తెలుసుకొనవచ్చును.

కార్యదర్శి.

న్యాయవాదసంఘము
౩౫ సభ్యులరాజీనామా

మొన్న జరిగిన ఉన్నతన్యాయస్థాన న్యాయవాదసంఘము ఎన్నికలవిషయమై ఆక్షేపించుచు పైసంఘము ౩౫ సభ్యులు తమరాజీనామా పత్రములను అధ్యక్షునికడకు పంపియున్నారు.

అఖిలభారత సైన్సుకాంగ్రెసుకు ఉస్మానియా ప్రతినిధి

ఫార్మకాలోజి (ఔషధవిజ్ఞానవిద్య) ఆచార్యులును, ఉస్మానియా ఆసుపత్రిలోని గౌరవ సివిలుసర్జనులును శ్రీయుత డాక్టర్. వస్లి. హాక్కర్. ఎం డి గారు సైన్సుకాంగ్రెసులో ఉస్మానియా విశ్వవిద్యాలయము ప్రతినిధులుగా ౪ జనవరికి బొంబాయి వెళ్ళనున్నారు. అచటవారు తమరిసెక్షను నధ్యక్షత వహించెదరు.



శిశువులు రుచ్యమగు ఆహారమును కోరుదురు.

శిశువులు ఎప్పుడును ఏదో ఒక రుచియైన పదార్థము కావలెనని కోరుదురు. వారికి దీనిని [illegible] తెలియదు. వారి యిష్టప్రకారము వదలినచో వారు తమ ఆరోగ్యమును [illegible] చెరచుకొందురు.

[illegible] శిశువులకు
రుచిగలది మాత్రమే కాని సులభముగా జీర్ణమగు
శక్తిని పుష్టినిచ్చునదియు నగు ఆహారము నిచ్చు
[illegible] వహించవలెను.

'ఇన్ఫెన్టైన్ బేబీ బిస్కత్తులు'

అటువంటి ఆహారము అన్నిటిలో ఉత్తమమైనవి.
అవి యితర బిస్కత్తులకంటె రుచిగానుండి
శిశువులకు బలమునిచ్చును.

'ఇన్ఫెన్టైన్ బేబీ బిస్కత్తులు'
గోధుమలు, బార్లీ, మాల్ట్, పాలతో యంత్రములు గాని
చేతులు గాని తాకకుండా చేయబడినవి.
అవి బలము, ఉత్సాహము నిచ్చుటకు అవసరమగు
వస్తువులను కలిగియున్నవి.

ఈ బిస్కత్తులు రుచిగానుండి సులభముగా జీర్ణమగును.
వీటిని కొన్నిది నెలల శిశువులకు కూడ యివ్వవచ్చును.
అంత పసితనమందు యివ్వతగిన
[illegible]

అన్ని షాపులలో దొరకును.

ఇన్ఫెన్టైన్ మాన్యుఫాక్చరింగు కంపెని

హైదరాబాదు—(దక్కన్)

శిశువులకొరకు [illegible] వినూత్నదికెంపము. [illegible] పుత్రులకు [illegible] కలుగుచుండెను. [illegible] పిల్లలు [illegible] హైదరాబాదు దక్కన్ లో [illegible] లక్ష్మీపతిగారి మందు 40 రోజులు వాడుటవల్ల పూర్తిగా ఆరోగ్యము కలిగినది. వెల పెద్దది రూ 7-0-0 చిన్నది 5-0-0 ఇట్లు (సం) [illegible] కంధార్పూర్	ఉబ్బసము, దగ్గులనుండి నయమగుటు. నాతల్లి 60 సంవత్సరముల వయసుగలది. ఉబ్బసము, దగ్గులతో చాల బాధపడుచుండెను. పెక్కు మందులు సేవించినను లాభము కలుగకపోయెను. [illegible] పండిత [illegible] లక్ష్మీపతిగారి మందు 20 రోజులు వాడగా సంపూర్ణముగా రోగము నయమైనది. వెల 4-0-0 ఇట్లు ఓ. రాజయ్య, గంతేదారు [illegible] సంకరబాజార్, హైద్రాబాదు దక్కన్

సక్కర్లైఫు అష్యూరెన్సు కంపెని

ఆఫీసరు

నిజాంరాష్ట్రములోని ఈ క్రింది జిల్లాలలో కష్టపడి పనిచేయువారును, నమ్మకస్థులునగు యువకులు పూర్తి కాలము పనిచేయుటకు కావలెను.

1. నల్లగొండ	4. పర్బణి	7. బీదరు.
2. రాయచూరు	5. ఔరంగాబాదు	8. ఉస్మానాబాదు
3. నాందేడు	6. బీడు	9. మెదకు

మంచిజీతమును. స్వతంత్రముగా పనిచేయువారికి ఉపకార వేతనము, మరణానంతర లాభములు (డెత్ బెనిఫిట్సు)

దరఖాస్తులు పంపుకొనవలెను.—

ఎ. కే. [illegible]
2096 [illegible] (హైదరాబాదు దక్కన్)

RAVI PROCESS

నూతన్నరేఖలనుకూడ విడువని వనితమైన
హాఫ్‌టోను, లైను, పోస్టరు,
స్టీరియో, రంగు బ్లాకులకు
పేరొందిన పరిశ్రమాలయము

కోటాగు
ఉచితముగా
పంపబడును.

రవి ప్రాసెస్
ఆదియప్ప నాయకవీధి, సాహుకార్పేట, మదరాసు.

స్వాతంత్ర్యము — పొందుటకు

INDEPENDENCE

ఉద్యోగపు దాస్యమునుండియు, నిరుద్యోగపు విచారమునుండియు, స్వాతంత్ర్యతకు పొందుటకు

స్టార్ ఏజన్సీ తీసికొనుడు

1. జీతము లేక మంచి [illegible]	4. [illegible]
2. పరంపర వేతనము	5. అందరికి ఉపయోగపడు పద్ధతులు
3. [illegible]	6. మీ [illegible] అవసరము

మా విజయ రహస్యము

వెలవడగా—మా పట్టాలు రద్దుకానేరవు.
అశక్తత లాభములు ప్రతి పట్టాకును గలవు.
స్వల్పసొమ్ము మాత్రమే చెల్లించిన, ఆకస్మిక ప్రమాదముల వలన లాభములుంగలవు.
మా నిష్పలత్వము నిస్సందేహము.
పాలిసీలు పాలసీదారులకు నిర్మాణము.

వివరములకు వ్రాయుడు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఏ. ఓ. జీ.

అష్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(మదరాసు)

ఏ. రామస్. శాస్త్రి
[illegible]
డివిజనల్ ఆర్గనైజర్

బ్రాంచి హనుమకొండ
తంతి అడ్రెసు— [illegible]

జీ. రఘునాథమల్ బ్యాంకర్

హైద్రాబాదు—దక్కన్

స్థాపితము ౧౯౧౩

హెడ్ ఆఫీస్	బ్రాంచి
చాదర్ ఘాట్	పత్తర్ గట్టి
తంతి నెంబరు. ౨౨౮	తంతి నెంబరు. ౨౫౫

[illegible] బ్యాంకర్సు లిమిటెడు; [illegible] కంపెనీలకు [illegible] ఏజెంటు.
[illegible], లండన్, బొంబాయి, కలకత్తా, మదరాసు, [illegible] అలహాబాదు, [illegible], కరాచీ.
[illegible]

కులలో వాడవచ్చో కష్టములో పడెదము! అదియుగాక కొన్ని గ్రాంథికములు అందముగా నుండవు, వాటిస్థానములో వ్యావహారికములు అనునవి చాల అందముగా నుండును. ఉదాహరణారము "శుద్ధబుద్ధప్పల" మటకంటె శుద్ధ తప్పు" అనుటయే అలంకారము. వ్యావహారిక భాషను మనము నిరసించి త్యజించినచో తెలుగుభాషలోని కొన్ని Idioms (జాతీయములు) నశించిపోవును. అందువలన వాటినివాడుకొనుచుండవలెను.

చిదుకుల అప్పయ్యశాస్త్రిగారు

చిదుకుల అప్పయ్యశాస్త్రిగారు ఉపన్యసించుచు వ్యావహారికభాషయనిచెప్పి యొకప్రాంతపుభాషను వారు తమతమగ్రంథములలోనుపయోగించుచో, అది ఆప్రాంతములకు అర్థము కావలసినదేకాని అన్నిప్రాంతీయులకు అర్థము కాదు. కాబట్టి అన్ని ప్రాంతీయులకును తెలియునట్లు వ్రాయవలె ననిరి.

ప్రతాపరెడ్డిగారు

సురవరం ప్రతాపరెడ్డిగారుపన్యసించుచు భాషయెట్లైనను మారుచుండుననియు, కాని యిందులో Evolution చేత మారవలెనా, లేక Revolution చేతనా అనునదిమాత్రమే ప్రశ్నయనియు. భాష తనంతటతాను మారినచో అది ప్రకృతిసిద్ధమైన మార్పు గాన Evolution అనియు, అట్లుగాక బలవంతం మూఢస్నానంవలె Revolution చేసినచో, భాషను చంపివేయుటయే యగుననియు సూచించిరి. ప్రతిదేశములోను గ్రామ్యం అనియు, గ్రాంథికం అనియు రెండుగలవు. అందు దేనికితగినస్థానము దానికుండనేయున్నది. కాని సాధారణముగా యింగ్లీషువారలు మొదలైనవారిలో మధ్యమధ్యలో స్వాతంత్ర్యమును బట్టి వ్యావహారికభాషను Colloquial language వాడినపుడు, అదియితరులకు అర్థమగుటలేదు. ఇట్లే సుప్రసిద్ధుడగు ఆంగ్లకవి రాబర్ట్‌బర్న్స్ అనువారు వ్యావహారికభాషలో వ్రాసినయొక కావ్యము చాలరసవంతముగనున్నదికాని అది యెవరికిని అర్థమగుటలేదు. వ్యావహారికభాషలో గ్రంథములువ్రాయవలెనని చెప్పుదురుగాని వ్యావహారికభాష అనగా నెట్టిదో సరిగా నిర్వచించుటలేదు. శిష్టులు వ్యవహరించుభాష యందురు. కాని శిష్టులనగాయెవరో తేల్చబడుటలేదు. కాబట్టి ముందుమనము చేయవలసినదేమనగా, మనకు రాజకీయములకు అవకాశము తీసివేసి ప్రభుత్వమువారు భాషావిషయమై గొప్పఅవకాశమును కల్పించియున్నారు. కాబట్టిమనము ఒకభాషాపరిషత్తు నేర్పరిచి దానిద్వారా గ్రాంథికభాషలో యెట్టి మార్పులను చేయవలెను—అనునిత్యాదిభాషాసమస్యలను పరిష్కరించి. త్వరలో యీ వాదమునకు అంత్యకర్మ చేయుట మంచిది— అని ప్రతాపరెడ్డిగారు ముగించిరి.

సమాధానములు

తర్వాత మరియుకొందరు ఉపన్యసించిన తర్వాత ఖాసింఖాన్‌గారు అంతవరకు చేయబడిన ఆక్షేపణలకు యిట్లు సమాధానములొసగిరి.

౧. వ్యావహారికభాష గ్రామ్యముకాదు శిష్టులవ్యావహారికభాషయే. శిష్టులనగా ఆయువుకొని గ్రంథాలువ్రాయువారందరు శిష్టులే. ఏమైనను వ్రాయగలవాడే వ్రాయున్నగాని సంస్కారము లేనివాడు ఏమి వ్రాయగలడు. కావున సంస్కారంగల్గి వ్రాయగలవారందరు శిష్టులే.

౨. గిడుగురామమూర్తి పంతులు గారి దృక్పథం మారినదన్నది నిజముకాదు. ప్రబుద్ధాంధ్ర డిశంబరుసంచికలో రామమూర్తిగారిని శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు దర్శించుకొన్నప్పుడు, సుబ్రహ్మణ్యశాస్త్రికి రామమూర్తిగారు చెప్పినమాటలు దీనిని ఋజువు చేయుచున్నవి. (అని అందునుండి అవసరభాగములను చదివి వినిపించిరి.)

౩. వ్యావహారిక భాషోద్యమం ఏట్ల్మొ దొరలైన ... నుండి పుట్టినదన్నారు. అది నిజము కాదు. శిష్ట [illegible] అంతకుపూర్వమే వ్యావహారిక [illegible] గ్రంథాలను వ్రాసినారు [illegible]

అరసున్నలు, శకటరేఫములు మాత్రము తీసివేయకుడు

౧౨ వ పేజి తరువాయి

షలోనే వ్రాసియుండిరి. ఆంధ్రసాహిత్య పరిషత్తువారు ప్రకటించిన కొన్ని ప్రాచీన గ్రంథములలోని వ్యావహారికభాషను వారు సవరించి మార్పులుచేసి ప్రకటించినారు.

౪. గిడుగు రామమూర్తిపంతులుగారువాదము ప్రారంభించినప్పటి పరిస్థితులు యిపుడు లేవనియు. మారినవనియు అన్నారు. అమార్పు దానికూడా రామమూర్తిపంతులుగారే కారణం. వారు యెండ్లకొలదీ మొత్తుకొనగా మొత్తుకొనగా యింతవరకైనా వచ్చింది.

౫. గ్రంథాలు తెలిసేభాషలోనా లేక మాట్లాడే భాషలో వ్రాయదగినది యింకొకప్రశ్న. ఆంధ్రపత్రికభాష గ్రాంథికమైనా దానికి మంచి ప్రచారముగలదేమనిరంటే. కానిమరొకగతి లేనప్పుడు ఆంధ్రపత్రిక చదవక యేమిచేయుగా? వదలిపెట్టుట?

ఎవరైనా తెలియునట్లువ్రాస్తే దాన్ని ఖండిస్తాము. వ్యావహారికభాషఅంటే తెలిసేభాష కూడా అయిఉంటుంది. తెలియడం తెలియకపోవడం వ్యాసవిషయాన్ని గ్రంథవిషయాన్నిబట్టి ఉంటుంది.

పూర్వకాలపు వ్యావహారానికీ యిప్పటివ్యావహారికానికి వ్యత్యాసం కనిపిస్తుంది అన్నారు. మేముకూడా అంతే అంటున్నాము.

౬. కేవలం వాదంకోసంగా రామమూర్తిపంతులుగారు అవిధంగా చెప్పినారన్నారు. అది పొరపాటు. వారు నిజముగా వ్యావహారికభాషావాదములో దృఢవిశ్వాసముగల్గి వారిజీవితమును దానిసేవలోగడుప ప్రతిజ్ఞపట్టినవారు.

[మొదటి అంశములో పేర్కొనబడిన ప్రబుద్ధాంధ్ర సంచికలోని వ్యాసమునుండి దీనిని నిరూపించు భాగములు చదివి వినిపించబడెను. ఇట్లే తెనుగుపత్రికకు వ్రాసినవిన్నపంలో రామమూర్తిగారన్నమాటలును, వేటూరి ప్రభాకరశాస్త్రిగారి కొన్నిమాటలును చదివి వినిపించబడినవి.]

భాషలో కాఠిన్యంవల్లకాదు పుస్తకాల గొప్పతనం, భావ గాంభీర్యంవల్ల జాన్సన్ పెద్ద పెద్ద పదాలు సమాసాలు ఉపయోగించి అనవసరంగా రాస్తాడు. అడిసన్ వ్రాసిన స్పెక్టేటరులోని పదాలకు అర్థానికి డిక్షనరీ చూడవలసిన అవసరమే లేదు.

(౯) నోటికివచ్చిందంతా చెప్పటం వాఙ్మయం అని మేము చెప్పలేదు. సంస్కారంగల హృదయంలోనుంచి వచ్చిన మాటలనే మేము వ్రాయమంటున్నాము.

(౧౦) బాలవ్యాకరణమే వ్యాకరణంఅని భ్రమపడుచున్నారని అన్నారు. అది మేముకాదు.

(౧౧) Revolution వద్దంటున్నారు. మేము Revolution చేసి పాతదాన్ని నాశనంచేయడంలేదు. ప్రాచీనంలో అనేక గ్రంథాలువ్యావహారిక భాషలో వ్రాశారు, వాటిని పునరుద్ధరించవలె. ఇపుడుకూడా అవేవిధముగ వ్యావహారిక భాషలో వ్రాయవలెను అని మేమంటున్నాము. మేము చేస్తుంటేది అంతా కొందరు పండితులచేతులలో మాత్రమే విద్యా లాభాలు ఉండకుండా, విద్య జనసామాన్యానికంతా అందుబాటులో నుండవలెనని మేమంటున్నాము. Intellectual Aristocracy ని ఖండించుటయే మేము చేసినది.

(౧౨) భాష ఒక సాధనంగాని అది మనకు గమ్యముకాదు. భాష నేర్చుటకే మేము జీవితావధికాదు.

(౧౩) వ్యావహారిక భాషలో అందంలేదని ఒకరన్నారు. అందలేనిభాషను మీరెందుకు మాట్లాడుచున్నారు.

ఇతరులు మన తెలుగును తూర్పుదేశపు ఇటలీభాషయన్ని పొగడినది వాడుకభాషనుచూచికాని గ్రాంథికభాషను చూచికాదు.

(౧౪) మేము [illegible] వినిపించవలెనంటే

దు. ఈకాలంలో వారలను అనుకరించవద్దని అంటున్నాము. మేము వారిని చేదంతా "తినగలు" యిత్యాది వ్యావహారిక రూపములను వాడేవారుకోట్లమందియుండగా, ఎవరో, కొద్దిమందిమాత్రమే వాడు "సెనగలు" అను నిత్యాదిరూపములను యెందుకు వాడవలెను? ఇదే మేము అడుగునది అని చెప్పుముగించిరి.

** * * *

అధ్యక్షుడు

తుదకు అధ్యక్షులవారు అంతవరకు జరిగిన ఉభయపక్షవాదములను పరిశీలించుచూ నవ్వు పుట్టునట్లు తమాషాగా కొన్ని విషయములు ఉపన్యసించిరి.

ఖాసింఖాన్ గారు నాలుగు సవాళ్లువేయగా, దానికి సమాధానముగా ౧౭ ఆక్షేపణలు ఉదయించెను. అపరిహారింటికి సమాధానమిచ్చుచు ఖాసింఖాన్‌గారు మరి ౧౭ ప్రశ్నలను వేసిరి. ఇక యీ ౩౪ టికి మరల ఎన్ని సవాళ్లు బయలుదేరునో. ఇట్టి దగటులేకుండ త్వరగా యీవాదమునకు అంత్యకర్మ చేయవలసినదేననిరి. ఖాసింఖాన్‌గారు గోలకొండలో యెన్నైనను యింకను ఆక్షేపణలు చెప్పినచో సమాధానమిచ్చెదనని చెప్పియున్నారు. "గోలకొండలో మాత్రము యీచర్చను పెట్టకుందురుగాక! (ఖాసింఖాన్ గారు "నేను రొమ్మక్కించక మానను" అనిరి.)

గిడుగు రామమూర్తి పంతులుగారు "మనవదు," "చెయ్యొచ్చాను" అని వాడినారు. కాని యీరాసిన విధంగా మనము ఉచ్చరించము. ఆ ఉచ్చారణకు తగినట్లు లిపిని సంస్కరించిన తర్వాతగాని యిట్టిమార్పులు చేయవలెనని మనవి. (ఇట్టిమార్పులు యికముందే సూచింపబడియున్నవి.)

వ్యావహారిక భాషయు, గ్రాంథికభాషయును క్రమముగా పరిణామము నొందుచుండును. ఇప్పుడు వ్యావహారికభాష రేపు గ్రాంథికభాష యగును. రేపటిగ్రాంథికభాషయెల్లుండి వ్యావహారికభాష యగును. దీనికి యెవరును భయపడనక్కరలేదు.

అయితే వ్యావహారిక భాషావాదులకు ఒక మనవి. తెలుగుభాషలో అరసున్నయు, శకటరేఫమున్ను అది ద్రావిడభాషాకుటుంబమునకు చేరినదని నిరూపించునుగాని వాటినిమాత్రము తీసివేయకుడు.

కొంత గ్రాంథికమని, కొంతవ్యాకరణ బంధమని వదలిపెడితే, మిగిలిఉండునది యెంతఉండును?

ఈవాదము మనకుక్రొత్త కాదు. ఒకొకకాలో కూడ ఇంగ్లీషుకు స్పెలింగు సంస్కరణోద్యమము మొదలుయయి విఫలమైపోయినది. స్పెలింగుమార్చినచో యింగ్లీషుభాషయొక్క వ్యక్తిత్వము నశించునని అప్పుడు తలచుచుండెను.

ఇట్లే మరికొన్ని విషయాలను చెప్పి, తుదకు వ్యావహారికభాషవల్ల అభివృద్ధికలుగునను వాదాన్ని ఖండించుచు ఒకఆంగ్లవిద్యాధికుడు చెప్పిన వాక్యములను చదివివినిపించి ముగించిరి. అవాక్యముల యర్థమేమనగా, యేజాతియైతే తన భాషను పరిశుద్ధముగానుంచుకొను విషయమై శ్రద్ధవహించదో అజాతినాగరికత చెందినదని చెప్పవీలులేదు.

అర్జీదులకు
౩౦ అక్టోబర్ నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికై ముఖ్యపాత్రవహించు గోలకొండ పత్రికను పోషించుడు.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN.

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizams Dominions.

వ్యాపారస్థులు
నిజాంరాష్ట్రమున ఉన్నటువంటి జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తకమభివృద్ధికై ప్రకటనలు గోలకొండ పత్రికలో ప్రకటించుడు

Vol. 10. | **Thursday 26—12—1935** | **No: 63**

అరసున్నలు, శకటరేఫముల మాత్రము తీసివేయరాదు

వ్యావహారిక భాషావాదులకు విజ్ఞప్తి

కురుగంటి సీతారామయ్యగారి ఉపన్యాసము

వ్యావహారిక భాషావాదమునకు త్వరగా అంత్యక్రియ చేయవలెను
—సు. ప్రతాపరెడ్డిగారు

సికింద్రాబాదులో గ్రాంథిక—వ్యావహారిక భాషలగూర్చిన వాదసభ

[స్వకీయ విలేఖరి]

శ్రీయుత యిల్లిందల సీతారామారావుగారు, ఆంధ్రయువజన సంఘాధ్యక్షులై గ్రామ్యభాష—గ్రాంథిక భాష అను విషయమునుగూర్చిన చర్చను ఏర్పాటు చేసినారు. త్వరగానే యొక్కటి చాలవాగ్వాదము జరిగినది. బాలసరస్వతీ ఆంధ్రభాషానిలయములో అదే విషయమునుగూర్చి వాదసభ జరిగియుండిన సంగతి అందరికి తెలిసినవిషయమే. ఆనాడు వాదములో పాల్గొందురని ముందుగా ప్రకటించబడిన రాయప్రోలు వెంకటరామశాస్త్రిగారును, రాయప్రోలు సుబ్బారావుగారును కూడ వచ్చి పాల్గొనియుండినచో యెట్లుండెడిదో! అయినను ఆనాడు జరిగిన వాదములును, వోటుపద్ధతియు సికింద్రాబాదువారిని కూడ చాల ఆకర్షించినవి. దాని ఫలితమే అయి యుండవచ్చును, గత శుక్రవారము సాయంకాలము సికింద్రాబాదులో ఆంధ్రసంవర్ధినీ గ్రంథాలయమందు జరిగియుండిన వాదసభ సాయంకాలము ౫½ గంటలకు ప్రారంభమైనవాదసభ రాత్రి ౯½ గంటలవరకును ముగియ లేదు.

[illegible]

గ్రాంథికభాషను సంస్కృత వాక్యములలో చిక్కినదని దూషించుచున్నారు. దే. కృష్ణశాస్త్రిగారి కవిత్వము చూడుడు. (అని ఒకపద్యము చదివి వినిపించిరి, అది పాదుకపాదుగ సంస్కృత సమాసములతో నిండియుండెను. అట్టిసమాసములకొన్ని మాత్రము వ్యావహారిక భాషాలక్షణములగు కొన్ని ప్రత్యయములు చేర్చబడినవి.) ఈసంస్కృత సమాసములన్నియు సామాన్యులకు అర్థమగునా?

గ్రాంథికం అనగా శబ్దస్వరూపం కంటుపడకుండా కొనితెంపుకొని పెట్టినప్పటి స్వరూపం. ఇది వెంకటశేషయ్యగారు గ్రాంథికమునకు ఇచ్చినలక్షణము. అట్టి యీ గ్రాంథికముయొక్క ఆదర్శము వేరు. వ్యావహారికముయొక్క ఆదర్శము వేరు. గ్రంథములలో వ్రాయుటకొరకే గ్రాంథికము.

గ్రాంథికమని చెప్పి ప్రాచీనమైనదానిని వదలినచో కలుగునష్టములనుచూడుడు. నేటి వ్యావహారికభాషలో గలపదములను చూడుడు నేటి వ్యావహారికభాషలోగల పదములుమాత్రమే లెక్కపెట్టినచో అందులో ఒక రెండు మూడు వేలకుమించవు. ఆహోద్దులోనే తిరుగుట కష్టము, అందువలన వెనుకటిదానిని వదలినచో భాషాపుష్టికి భంగముకలుగును.

[illegible]

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor: K. Balakrishna Reddy